6_6.qxd 4/2/2026 11:56 PM Page 1



# గంగమ్మ జాతరలో అన్న సంతర్పణల సందడి



**బల్లికురవ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**
మండలంలోని భక్తుల పాలిట కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పూజలు అందుకుంటున్న ఈర్ల గంగమ్మ తల్లి 64వ వార్షిక తిరుణాల మహోత్సవం, గురువారం ఘనంగా ఆరంభమైంది. ఈ సందర్భంగా ఉదయం నుండి అధిక సంఖ్యలో తరలివస్తున్న భక్తుల ఆకలిని, దాహార్తిని తీర్చేందుకు, ఈర్ల గంగమ్మ భక్తులు అన్న సంతర్పణ, మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ, అమ్మవారికి ప్రీతిపాత్రమైన వంటకాలను భక్తులకు పంపిణీ చేశారు. స్థానిక హర గ్రానైట్ యాజమాన్యం, అద్దంకి డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఉపాధ్యక్షులు కోయ పేరయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. క్లస్టర్ ఇన్‌చార్జి మల్లినీడి గోవిందరావు ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. అదే విధంగా దేవస్థానం ఆధ్వర్యంలోనూ, మల్లయ్యపాలెం గ్రామాలకు చెందిన పలువురు భక్తులు తిరునాళ్ల వమోత్సవంలో అన్న సంతర్పణ కార్యక్రమాలు చేపట్టడం ద్వారా భక్తుల ఆకలిని తీరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దూళిపాళ్ల హనుమంతరావు, నీటి సంఘం అధ్యక్షులు దరిశి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు కరణం ఆశీర్వాదం



**బల్లికురవ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**
కామేపల్లి గ్రామంలో పోతినేని రమేష్‌బాబు, విజయలక్ష్మీల కుమారుడు నవీన్ చౌదరి, ఉషారాణిల వివాహం శుక్రవారం జరగనుంది. గురువారం చీరాల వైఎస్సార్ పార్టీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌బాబు వారి నివాసానికి వెళ్లి, కాబోయే నూతన వరుడు, నవీన్ చౌదరినిఆశీర్వదించి,వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట పలువురు స్థానిక నేతలు ఉన్నారు.

## పర్చూరులో జిల్లా పరిషత్ పాఠశాలలో ఎమ్మెల్యే ఏలూరి ఆకస్మిక తనిఖీ

### - విద్యార్థులతో ఎమ్మెల్యే సాంబన్న ముచ్చట్లు

### - హాజరు శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచన



**పర్చూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**
పర్చూరులోని జిల్లాపరిషత్ పాఠశాలను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యా ప్రమాణాలు, విద్యార్థుల హాజరు తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం అమలుపై ఎమ్మెల్యే ప్రత్యేకంగా ఆరా తీశారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, మెనూ, సరఫరా విధానం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంట శాలను(కిచెన్) పరిశీలించి పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలపై అధికారులకు సూచనలు చేశారు. విద్యార్థులతో సాంబన్న ఆత్మీయంగా ముచ్చటించారు. వారు చదువుతున్న విషయాలు, పాఠశాల సౌకర్యాలపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల్లో ఆసక్తి, నైపుణ్యాలను ప్రోత్సహించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పాఠశాల ప్రాంగణం, గ్రౌండ్, తరగతి గదులు తదితర సదుపాయాలను పరిశీలించిన ఎమ్మెల్యే, అవసరమైన మరమ్మత్తులు, అభివృద్ధి పనులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడంపై ఉపాధ్యాయులతో చర్చించారు. హాజరు శాతం పెంచేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించాలని, డ్రాపౌట్‌లను తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యం ఇస్తోందని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ తనిఖీలో స్థానిక అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రానికి రాజధాని అమరావతే

### - రాష్ట్రం యావత్తు అమరావతికి జై కొట్టింది

### - బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలూరి



**మార్టూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు ఏకగ్రీవంగా ఆమోదించిన నేపథ్యంలో పర్చూరులో సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమాలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ రాష్ట్రానికి రాజధాని అమరావతే అని నేడు మరోసారి దేశం ముందుకు స్పష్టం అయింది. రాష్ట్రం యావత్తు అమరావతికి జై కొడుతోంది అని అన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయంతో రైతుల త్యాగాలకు న్యాయం జరిగిందని, ఇది తెలుగుజాతి గౌరవాన్ని నిలబెట్టిన రోజు అని పేర్కొన్నారు. సంబరాల్లో భాగంగా ఎమ్మెల్యే బైక్ ర్యాలీలో పాల్గొని సుమారు రెండు కిలోమీటర్ల మేర స్వయంగా బైక్ నడిపారు. బొమ్మల సెంటర్‌లో బాణ సంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం అంబేద్కర్, ఎన్టీఆర్,రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అమరావతి కోసం 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలను స్వచ్ఛందంగా ఇచ్చారని, వారి త్యాగం ఎన్నటికి మరువలేనిదని అన్నారు. 1600 రోజుల పాటు నిరంతరంగా పోరాడిన రైతులు, మహిళల ఉద్యమానికి సెల్యూట్ తెలిపారు. ఆ సమయంలో మహిళలపై జరిగిన దాడులు ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలిచాయని విమర్శించారు. గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టిందని,12 ఏళ్లుగా రాజధానిపై అస్పష్టత కారణంగా అభివృద్ధి పెట్టుబడులు తీవ్రంగా దెబ్బతిన్నాయని అన్నారు.ఎన్నికల ముందు అమరావతి అని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పిన వైఖరిని ప్రజలు తిప్పికొట్టారని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దూరదృష్టితో అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దే దిశగాఅడుగులు వేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వికసిత్ భారత్ సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బలమైన పునాది పడుతోందన్నారు. అమరావతికి కేవలం రాజధాని మాత్రమే కాదు.. ఇది తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక, రైతుల త్యాగాలకు గుర్తు అని ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు.ఈ బిల్లుకు మద్దతు తెలిపిన ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,లోకేష్, పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, కార్పొరేషన్ డైరెక్టర్లు షేక్ శంషుద్దీన్, కోడూరి శేష బ్రహ్మాచారి, పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసరావు, ఫ్యాక్టరీ శ్రీనివాసరావు, శేఖర్‌బాబు, స్థానిక నాయకులు, కూటమి పక్షాల కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని సంబరాలను ఘనంగా నిర్వహించారు.

# నూతన వధూవరులకు కరణం ఆశీర్వాదం



**బల్లికురవ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**
బాలాజీ తిరుపతిరావు కళ్యాణ మండపంలో గురువారం జరుగుతున్న కాకు రవికుమార్, సుధారాణిల కుమారుడు అఖిల్ కుమార్,దివ్య రాణిలవివాహ వేడుకు,మాజీపార్లమెంటు సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఎస్ అధికారి కాంతిలాల్ దండే, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్పంచ్ పదవి విరమణ వేడుకలు



**పామూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**
పామూరు మండలం దూబగుంట పంచాయతీ సర్పంచ్ కందుల శ్రీనివాసరెడ్డి ఐదు సంవత్సరాలు సర్పంచ్ పదవి పూర్తి అయిన సందర్భంగా గ్రామ సచివాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. గత ఐదు సంవత్సరాలలో తాగునీరు సీసీ రోడ్లు ఇంటింటికి కుళాయి, వీధిలైట్లు, వాటర్ ట్యాంకులు, డ్రైనేజీ కాలువలు జగనన్న కాలనీలు గ్రామ సచివాలయం ఆర్‌బీకేలు వంటి అభివృద్ధి పనుల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది,పంచాయతీ నాయకులు,గ్రామస్తులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన డీఈఓ



**మార్టూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**
మార్టూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాయల్ జూనియర్ కళాశాల, ద్రోణాదులలో ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాశాఖాధికారి డి.సింగ్ శ్రీనివాస్ పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పరీక్షలు రాస్తున్న తీరును ఇన్విజిలేటర్లను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పరీక్షా కేంద్రాలలో కల్పించిన సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, మండల విద్యాశాఖాధికారి ఎంసీహెచ్ వస్రామ్ నాయక్, సీఆర్పీ జి.రమేష్ పాల్గొన్నారు.

# చెరువు పోరంబోకు భూమిపై అక్రమణల తొలగింపు

### - అక్రమంగా ఆక్రమించిన వారిపై కేసు నమోదు - తహశిల్దార్ హెచ్చరిక



**మార్కాపురం, ఏప్రిల్ 2,ప్రభాతవార్త**
మార్కాపురం జిల్లా, మార్కాపురం మండలం, మార్కాపురం గ్రామంలోని సర్వే నెం. 695లో ఉన్న ఎ.0.35 సెంట్ల చెరువు పోరంబోకు భూమిని అక్రమంగా ఆక్రమించిన ఘటన వెలుగులోకి వచ్చింది. షేక్ మహబూబ్ బాషా (తండ్రి: గఫార్), భాషా అనే ఇద్దరు వ్యక్తులు గుంజలు పాతి,పచ్చని పట్టా చుట్టుతూభూమిని స్వాధీనంచేసుకునేందుకు ప్రయత్నించి నట్లు అధికారులు గుర్తించారు. ఈ విషయం తెలుసుకున్న తహశిల్దార్ కె చిరంజీవి వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని భూమిని పరిశీలించారు. పరిశీలనలో అది చెరువు పోరంబోకు భూమి అని నిర్ధారించి, తక్షణమే అక్రమ నిర్మాణాలను తొలగింపజేశారు. అంతేకాక, ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా చర్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కె చిరంజీవి మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఎవరైనా అక్రమంగా ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# హై జంప్‌లో సిల్వర్ విజయం

### - కమలా హై స్కూల్ ఉపాధ్యాయుడు రజనీష్‌కు ప్రశంసల వెల్లువ



**మార్కాపురం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**
గుంటూరులో మార్చి 30, 31 తేదీలలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ షాప్ లీగ్ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో కమలా హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్ రజనీష్ విశేష ప్రతిభ కనబరిచారు. 35 సంవత్సరాల పైబడిన వయస్సు గల విభాగంలో పాల్గొన్న ఆయన హై జంప్ ఈవెంట్‌లో సిల్వర్ మెడల్ సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. క్రీడా రంగంలో తన ప్రతిభను చాటుతూ జిల్లా స్థాయిలో గుర్తింపు పొందారు. ఈ విజయాన్ని గుర్తించి మార్కాపూర్ జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆయనను అభినందించారు. అదేవిధంగా కమలా హై స్కూల్ సీబీఎస్ ఈ కరస్పాండెంట్ పి పవన్ కుమార్, అకడమిక్ డైరెక్టర్ సింధూజ, పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్వరూప్ రంజన్, ఇతర ఉపాధ్యాయులు రజనీష్‌ను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఒక్కసారిగా 35 మంది విద్యార్థులకు ప్లేస్‌మెంట్

### - మార్కాపూర్ ఫార్మసీ కాలేజీకి గర్వకారణం



**మార్కాపురం, ఏప్రిల్ 2,ప్రభాతవార్త**
మార్కాపూర్‌లోని డా శ్యామ్యూల్ జార్జ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో ఈరోజు వి స్కాలర్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో ప్లేస్‌మెంట్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మొత్తం 35మంది విద్యార్థులు ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా డి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అకడమిక్ ప్రతిభతో పాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు ప్రాక్టికల్ పరిజ్ఞానం పెంపొందించుకోవడం వల్లే ఈ విజయాన్ని సాధించారని తెలిపారు. ఇలాంటి ప్లేస్‌మెంట్ కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని, భవిష్యత్తులో మరిన్ని సంస్థలతో కలిసి ఇలాంటి అవకాశాలను అందిస్తామని చెప్పారు. అలాగే కళాశాల డైరెక్టర్ డా.ఆదిములపు సతీష్ మాట్లాడుతూ విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకం, సంస్థ అందిస్తున్న నాణ్యమైన విద్య ఫలితంగానే ఈ విజయవంతమైన ప్లేస్‌మెంట్ సాధ్యమైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సంస్థ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ అకాడెమిక్స్ డా వై సునీత, సీఓఈ డా కె అశోక్ బాబు, ఐక్యూ ఏసీ ఇన్‌చార్జ్ సయ్యద్ ముజీబ్, అధ్యాపకులు, ప్లేస్‌మెంట్ సెల్ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఊపుదంపుడు ఉపన్యాసాలు మాని మహిళా ఉపాధి కార్యక్రమాలు చేపట్టండి

### - వైసిపి నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్



**మార్కాపురం టౌన్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**
ఊపుదంపుడు ఉపన్యాసాలు మాని రాష్ట్రంలోని నిరుపేద మహిళలకు ఉపాధి కల్పన కార్యక్రమాలు చేపట్టాలని కూటమి సర్కార్‌కు వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ సూచించారు. రాష్ట్రంలోని మహిళలకు అది చేస్తాం ఇది చేస్తామని ప్రగల్భాలు పలుకుతున్న కూటమి ప్రభుత్వం ఆచరణలో చేసిందేమీ లేదని విమర్శించారు. ఉత్తుత్తి ప్రకటనలతో మహిళలను ఇంకెన్నాళ్లు మోసం చేస్తారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలోని మైనార్టీ మహిళల పరిస్థితి చూస్తే మరింత ధారుణంగా ఉందన్నారు. ఆధునిక జీవన విధ్దానంలో భార్య, భర్తలు ఉద్యోగాలు చేస్తే గాని పూటగడవని పరిస్థితి అని పేర్కొన్నారు. ఇక మైనార్టీలు అత్యంత పేదరికంలో ఉన్నారని, చాలిచాలని అదాయంతో పేద మైనార్టీలు మరింత పేదరికంలోకి నెట్టేయబడుతున్నారన్నారు. ఈ పేద మైనార్టీ మహిళలలో అత్యదికంగా నిరక్షరస్యత ఉందన్నారు. ఈ జీవనవిధానం వారిని ప్రభుత్వం అన్ని విధాలా సహకరించి ఉపాధి కల్పన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మైనార్టీ మహిళలకు ఇంట్లోనే ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం పథకాలను అమలు చేయాలని ఆయన సూచించారు. ఇందుకోసం బ్యాంకులతో నిమిత్తం లేకుండా నేరుగా మైనార్టీ కార్పోరేషన్ల ద్వారా రుణ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## రాష్ట్ర రాజధానిగా అమరావతి ఆమోదం చరిత్రలో లిఖించదగిన రోజు

### - తహశీల్దార్ చిరంజీవి



**మార్కాపురం టౌన్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**
రాష్ట్ర రాజధానిగా అమరావతి ఆమోదం చరిత్రలో లిఖించదగిన రోజు అని మార్కాపురం తహశీల్దార్ చిరంజీవి పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి సమక్షములో జరిగిన చట్ట సభలో అమరావతిని మన రాష్ట్ర రాజధానిగా పెట్టిన బిల్లు ఆమోదించబడడం పట్ల గురువారం ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ చిరంజీవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2014వ సంవత్సరం నుండి ఇప్పటి వరకు చట్టబద్ధముగా రాజధాని ఎక్కడ అని తీర్మానించబడలేదన్నారు. ప్రతి పౌరుడు/పౌరురాలు గర్వించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భముగా అందరూ వారి వారి ఇళ్ళ ముందు ముగ్గులు వేసుకుని, తోరణాలు కట్టుకుని, ఇంటిలో దీపాలు పెట్టుకుని, ఒక పండుగ వాతావరణములో సంతోషంగా జరుపుకోవాల్సిన రోజు అని పేర్కొన్నారు. చీకటి పడిన తరువాత కొవ్వత్తులుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి అనే నినాదముతో రాష్ట్ర ప్రజలు గొంతెత్తి పలకాల్సిన తరుణమిదన్నారు. మన రాజధాని ఏది అంటే అమరావతి అని ఇక నుండి సగర్వంగా చెప్పుకోవచ్చున్నారు. ఈ సందర్భంగా మార్కాపురం మండలం ప్రజలందరికీ తహశీల్దార్ చిరంజీవి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణ మహోత్సవం

### - భారీగా తరలివచ్చిన భక్తులు





**సింగరాయకొండ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**
మండలంలోని పాత సింగరాయకొండ గ్రామంలో దక్షిణ సింహాచలంగా పేరుగాంచిన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో చైత్ర పౌర్ణమి సందర్భంగా గురువారం గిరి ప్రదక్షిణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం రాజ్యలక్ష్మి, గోదాదేవి సమేతంగా శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి, యోగానంద లక్ష్మీనరసింహ స్వామి, ఆంజనేయస్వామి మూలవిరాట్లకు ప్రత్యేక పూలతో విశేషా పూజలు నిర్వహించారు. ముందుగా దేవస్థానం దక్షిణ మెట్లు మార్గంలోని మండపం వద్దకు ధర్మకర్తల మండలి చైర్మన్ సన్నెబోయిన శ్రీనువాసులునాయుడు, పాలకవర్గ సభ్యులు,గ్రామ మోతకాపులు, భక్తులు చేరుకొని వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ టెంకాయలు కొట్టి గిరి ప్రదక్షిణను ప్రారంభించారు. భక్తులు హరినామ స్మరణతో భజనలు చేస్తూ, కోలాటాలతో సందడి వాతావరణంలో ఆలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం దేవస్థానం ప్రాంగణంలో తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో కృష్ణవేణి, అర్చకులు ఉదయగిరి వెంకట శేషలక్ష్మీనరసింహచార్యులు, ఉదయగిరి లక్ష్మీనరసింహచార్యులు, మాలకొండ దేవస్థానం అర్చకులు విక్కిరాల లక్ష్మీనరసింహచార్యులు, సుదర్శనాచార్యులు, మోత కాపులు, ఆర్యవైశ్య భజన, భక్త బృందాలు, సమరసత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ చిమట సుధాకర్, సహ కన్వీనర్ ఇరుకుదిన్నెల కృష్ణస్వామి, భక్తులు పాల్గొన్నారు.

# రాజముద్రతో కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

### - వగ్గంపల్లిలో రైతులకు ఆనందం



**పామూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా పామూరు మండలం వగ్గంపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామ సభలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని తహసీల్దార్ రామచంద్రుని వాసుదేవరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డిలు పాల్గొని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశారు. గత ప్రభుత్వంలో జగన్ చిత్రాలతో పాసు పుస్తకాలు ఇవ్వడం వల్ల రైతుల్లో అసంతృప్తి నెలకొందని వారు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని ప్రధానంగా తీసుకుని రాజముద్రతో కూడిన కొత్త పాసు పుస్తకాల పంపిణీకి శ్రీకారం చుట్టిందని తెలిపారు. తహసీల్దార్ రామచంద్రుని వాసుదేవరావు మాట్లాడుతూ రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు క్యూ ఆర్ కోడ్‌తో కూడిన ఆధునిక పట్టాదారు పాస్ పుస్తకాలను ఉచితంగా గ్రామ సభల ద్వారా అందజేస్తున్నామని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి కూడా ఈ పుస్తకాలు ఉపయోగపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవనబోయిన సుబ్బయ్య, గ్రామ టీడీపీ అధ్యక్షుడు బైరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చావా సుబ్బారావు, రెక్కల వెంకట రమణారెడ్డి, చావా రాజేంద్ర, ఎలికా నాగ శేషులు, బైరెడ్డి సుధాకర్‌రెడ్డి, చావా హరికృష్ణ, హజరత్ వలి, నాయబ్, సైపుల్ల, వీఆర్వో కుమార్,రీ సర్వే డీటీ లావణ్య, ఆర్ఐ పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## మోపాడులో విషాధం.. మహంకాళి కొండమ్మకు దారపనేని ఘన నివాళి



**పామూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**
పామూరు మండలం మోపాడు గ్రామానికి చెందిన మహంకాళి వెంగయ్య సతీమణి మహంకాళి కొండమ్మ(74) మృతి చెందడం గ్రామంలో విషాధాన్ని నింపింది. గురువారం ఆమె భౌతికాయానికి కనిగిరి మాజీ ఏఎంసీచైర్మన్ దారపనేనిచంద్రశేఖర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ కొండమ్మ మంచితనానికి మారుపేరు అని,ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే గుణవంతురాలిగా గుర్తింపు పొందారని అన్నారు. గ్రామంలో అజాతశత్రువుగా పేరు గడించుకున్న ఆమెమరణం లతీరనిలోటని పేర్కొన్నారు.కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ నివాళి కార్యక్రమంలో మోపాడు రిజర్వాయర్ వైస్ చైర్మన్ మోరబోయిన నరసింహారావు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు మోరబోయిన గిడ్డయ్య యాదవ్, వచ్చావా పెద్ద పేరయ్య, దేవరపు మాల్యాద్రి, పచ్చావ వెంకటేశ్వర్లు(బాబు), మహంకాళి రాజేంద్ర,మహంకాళి మాల్యాద్రి, మహంకాళి ప్రకాష్‌రావు, మద్దినేని ఎరుకలయ్య, మన్నెం దరేంద్ర, కల్లూరి ఖాజా మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. బంధుమిత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కొండమ్మకు కన్నీరుమున్నీరుగా నివాళులర్పించారు.

## సర్పంచ్ అరుణాబాయి పదవి విరమణలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



**యర్రగొండపాలెం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం పట్టణం మేజర్ పంచాయతీ కార్యాలయంలో పదవీ విరమణ చేస్తున్న సర్పంచ్ అరుణాబాయి నిర్వహించిన ఆత్మీయ అభినందన సభలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. యర్రగొండపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏకుల ముసాలారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యానికి వెన్నముక అయిన సర్పంచ్ ఐదేళ్ల పాటు పట్టణ అభివృద్ధికి అంకితభావంతో పని చేసి ప్రజల మన్ననలు పొందడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌తోపాటు వార్డు మెంబర్లను శాలువాతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ప్రజా స్వామ్యంలో సర్పంచ్ స్థానం అత్యంత కీలకమైందని ఎంపీలు, ఎమ్మెల్యేలు పార్టీల ప్రభావంతో గెలిచినా, సర్పంచ్‌లు మాత్రం తమ సొంత బలం, ప్రజలతో ఉన్న అనుబంధంతోనే గెలుస్తారని అందుకే సర్పంచ్‌ల సేవలు మరింత విలువైనవిగా నిలుస్తాయని తెలిపారు.రాజకీయాల్లో పదవీ విరమణ అనేది ఉండదు,ప్రజలు ఆదరించే వరకు ప్రజాసేవ నిరంతరంగా కొనసాగించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు ఒంగోలు మూర్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కందూరి కాశీ విశ్వనాథ్,మాజీ పార్టీ అధ్యక్షులు ఓబుల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాల దొంగకు జైలు శిక్ష

**గిద్దలూరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా గిద్దలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 2025వ సంవత్సరంలో ద్విచక్ర వాహనాలను దొంగిలించిన సురేష్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని గిద్దలూరు కోర్టులో ప్రవేశపెట్టి పూర్తి సాక్షాదారులతో పోలీసులు నేరాన్ని నిరూపించారు. విచారణ అనంతరం న్యాయమూర్తి భరత్ చంద్ర నిందితుడికి ఆరు నెలలు కఠిన కారాగార జైలు శిక్ష విధించారు.

## తాగునీటి వనరులను పరిశీలించిన ఎంపీడీవో సురేష్‌బాబు


**సంతనూతలపాడు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం ఎండ్లూరు గ్రామంలో సురక్ష మిషన్‌లో భాగంగా గ్రామ పంచాయతీ నందు గల తాగునీటి ఒనర్లను ఎంపీడీవో డి.సురేష్‌బాబు పరిశీలించారు. మొదటిగా ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకును క్లీన్ చేయించారు. తదుపరి శానిటేషన్ పక్రియను చేపట్టారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ ద్వారా వాటర్ టెస్టింగ్ చేయించారు. బావిలో క్లోరినేషన్ కార్యక్రమాలను చేపట్టారు. లీకేజీలపై చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాగునీటిని అందించాలని ఎంపీడీవో సురేష్‌బాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో యు.అరుణ కుమారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బి.మధుసూదన్‌రావు, డిప్యూటీ ఎంపీడీవో పి.రవికుమార్, పంచాయతీ అభివృద్ధి అధికారి ఆవులయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# నేడే క్రైస్తవులకు ఆరాధ్యమైన 'గుడ్‌ఫ్రైడే'

**పెద్దదోర్నాల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**
ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు అత్యంత భక్తి శ్రద్దలతో ఆచరించే పవిత్ర దినం గుడ్ ఫ్రైడే. ఏసుక్రీస్తు శిలువపై మరణించిన పవిత్ర దినముగా క్రైస్తవులు ఉపవాస దీక్షలతో నుండి గంభీరముగా, ఆత్మ పరిశీలనతో పాటిస్తారు. ఏసుక్రీస్తు సిలువపై ప్రాణత్యాగం చేసిన రోజును స్మరించుకుంటూ గుడ్‌ఫ్రైడే సందర్భంగా క్రైస్తవులు చర్చిలలో విశ్వాసులు, ప్రత్యేక ప్రార్ధనలు, ఆరాధనలు సాయంత్రం 3గంటల వరకు ఆరాధిస్తారు. మౌన ప్రార్ధన చూస్తూ ఏసుక్రీస్తు మానవాళి పాపాల విమోచనము కోసం తన ప్రాణాలను అర్పించినత్యాగాన్ని స్మరించుకుంటూ విశ్వాసులుప్రార్ధనలో నిమగ్నమవుతారు గుడ్‌ఫ్రైడే కేవలం ఒక ఆచారం మాత్రమే కాకుండా మానవాళికి ప్రేమ, త్యాగం యొక్క గొప్ప సందేశాన్ని అందించే ఆధ్యాత్మిక దినముగా క్రైస్తవుల హృదయాల్లో నిలిచి పోయింది. ముఖ్యంగా సిలువ శ్రమలో పలికిన ఏడు మాటలపై ఆధ్యాత్మిక సందేశాలు ఇచ్చి మనము ఇంకనూ పాపులమై ఉండగా క్రీస్తు మన కొరకు సిలువలో రక్తం చిందించి మానవాళిని నీతిమంతులుగా మార్చిన క్రీస్తు ప్రేమ, క్షమ, త్యాగ భావాలను గుర్తు చేసుకుంటారు. గుడ్ ఫ్రైడే అనేది దు:ఖ దినమే అయినప్పటికి అదే సమయంలో దేవుని ప్రేమకు గొప్ప నిదర్శనం. యేసు త్యాగం ద్వారా మానవులకు రక్షణ లభించిందని క్రైస్తవులు విశ్వసిస్తారు. క్రైస్తవ విశ్వాసంలో ప్రభువైన ఏసుక్రీస్తు పలికిన ఏడు మాటలు ఎంతో ఆధ్యాత్మికమైనవి. ఇవి ఆయన ప్రేమ,క్షమ,త్యాగం,రక్షణ సందేశాలను తెలియ జేస్తాయి.

- తండ్రి మీరేమి చేయుచున్నారో వీరేరుగరు గనుక వీరిని క్షమించుము. ఇవి క్షమాపణ యొక్క పరాకాష్ట. తనను సిలువ వేసిన వారికే ఏసు క్షమ కోరారు. మనము శత్రువులను క్షమించాలని గొప్ప పాఠం.
- నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉందువు. ఏసుక్రీస్తు ఎవరికి రుణస్తుడు కాదు. ప్రస్తుతాపడిన దొంగకు యేసు ఇచ్చిన వాగ్ధానం. చివరి క్షణంలోనైనా నిజమైన మార్పు ఉంటే రక్షణ లభిస్తుంది.



- అమ్మ..! ఇదిగో నీ కుమారుడు.. ఇదిగో నీ తల్లి. తల్లి, శిష్యుడైన యోహానుకు అప్పగించాడు. బాధలో కూడా కుటుంబ బాధ్యతలను మర్చిపోలేదు.
- ఏలీ..! ఏలీ..! లామసభక్తని నా దేవా నా దేవా ఎందుకు నా చేయి విడనాడితివి అని అర్ధం. తీవ్రమైన ఆత్మీయ వేదనను వ్యక్తపరుస్తున్నది. తండ్రి అయిన దేవుడు లోక పాపములను చూడలేక తల తిప్పుకొనెను.
- నేను దప్పికొనుచున్నాను. ఇది శారీరక బాధలు చూపించే బాధ. యేసు మనిషిగా కూడా బాధ అనుభవించాడని సూచిస్తుంది. పాపి రక్షణ ఆయన దాహం తీర్చును.
- సమాప్తమైనది. రక్షణ కార్యం పూర్తయిందని ప్రకటించాడు. దేవుని యోజననెరవేరింది. బలులకు ధర్మశాస్త్రమునకు, ప్రవక్తలు క్రీస్తును గూర్చిన ప్రవచనములకును సమాప్తం పలికెను.
- తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించు చున్నాను. ఇది సంపూర్ణ విశ్వాసం. సమర్పణ. దేవునిపై పూర్తి నమ్మకం ఉంచాలి. క్రీస్తును ఎవరు చంపలేదు. తానే స్వేచ్ఛగా ప్రాణం అర్పించెను.

**ఆధ్యాత్మిక సారాంశం :**
క్షమించుట, ప్రేమించుట, ప్రశస్తాపం, బాధలో విశ్వాసం, దేవునికి సమర్పణ తెలియజేస్తుంది. సిలువలో పలికిన ఏడు మాటలు క్రైస్తవ జీవితం ఎలా ఉండాలో బోధిస్తాయి. ముఖ్యంగా గుడ్ ఫ్రైడే రోజున వీటిని ధ్యానిస్తారు.

## అమరావతికి చట్టబద్ధత కల్పించడం ఎంతో అభినందనీయం

### - బాపట్ల పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధి తన్నీరు శ్రీనివాసరావు



**సంతనూతలపాడు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

లోకసభలో అమరావతికి చట్టబద్ధత కల్పించడం ఎంతో అభినందనీయమని బాపట్ల పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి తన్నీరు శ్రీనివాసరావు పేర్కొన్నారు. ముఖ్యంగా అణిచివేత, కోట్లాది కన్నుల కన్నీళ్ల, ముళ్ళ కంచెలు, లాటి దెబ్బలు, పోలీసులబూట్లు కవాతులను చేధించుకొని అమరావతి నిలబడి అజరామరమైనదని తన్నీరు శ్రీనివాసావు వెల్లడించారు.లోకసభ సాక్షిగా దేశం మొత్తం ఒక్కటై ఆంధ్రప్రదేవ్ రాజధాని అమరావతికి అండగా నిలబడిందని శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇది ఆంధ్రుల విజయం అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ముఖ్యంగా అమరావతి సాధనకు నడుంబిగించిన తదితర నేతలకు బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి తన్నీరు శ్రీనివాసరావు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## మద్దులూరు సర్పంచ్ శైలజ అమర్నాథ్‌ను సత్కరించిన ఎంపీడీవో సురేష్‌బాబు, ఎంపీపీ విజయలు





**సంతనూతలపాడు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం మద్దులూరు సచివాలయంలో గురువారం నాడు జరిగిన పదవి విరమణ అభినందన కార్యక్రమంలో సర్పంచ్ ఎం.శైలజా అమర్నాథ్‌ను వార్డు మెంబర్లను ఎంపీడీవో డి.సురేష్‌బాబు, ఎంపీపీ బుడంగుంట విజయ, మద్దులూరు గ్రామ అభివృద్ధి నాయకులు నువ్వుల మీరయ్య, పలువురు సర్పంచ్‌లు,ఎంపీటీసీలు గ్రామ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి మద్దులూరు పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్.శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. తమ ఐదు సంవత్సరాల పరిపాలనలో తమ శక్తి మేరకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను, పలు రంగాల అభివృద్ధికి ఈ మేరకు పాటుపడినట్టు సర్పంచ్ ఎం.శైలజ అమర్నాథ్ పేర్కొన్నారు. ఇందుకు తమకు సహకరించిన సచివాలయ ఉద్యోగులకు, వాలంటీర్లకు ప్రజా ప్రతినిధులు,వార్డు మెంబర్లు,గ్రామ నాయకులకు సర్పంచ్ శైలజ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణి, మద్దులూరు ఉప సర్పంచ్ బ్రహ్మసాని సురేష్, వార్డు మెంబర్లు పి.శ్రీనివాసరావు, సూరారాణి, భూమా వీరయ్య తదితరులను ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో యు.అరుణ కుమారి, గ్రామ నాయకులు నువ్వుల మీరయ్య,దాసరి రవి,కోటపాటి శ్రీనివాసరావు, మోహన్‌రావు,పాటిబండ్ల రాము పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ నరసయ్యకు రూ. 6 లక్షల సీఎం రిలీఫ్ చెక్కు పంపిణీ



**సంతనూతలపాడు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

ఒంగోలులోని బైపాస్ రోడ్డు స్వాతి కళ్యాణ మండపం సమీపంలో గురువారం నాడు మైనంపాడు మాజీ సర్పంచ్ మాదాల నరసయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.6,09,999 లక్షల రూపాయలు విలువచేసే చెక్కును సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, మండల టీడీపీ ఉపాధ్యక్షులు మల్లవరపు రామకృష్ణారెడ్డి, ఒంగోలు ఎన్నెస్పీ డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షులు నల్లూరి కృష్ణారావు, టీడీపీ నాయకులు పోతినేని శ్రీనివాసరావు, అలియాస్ పీఎస్ఆర్ దివి పున్నారావు, పాటిబండ్ల రాము, బొడ్డపాటి చంద్రశేఖర్, మలినేని వెంకటేశ్వర్లు, జాగర్లమూడి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలకు ప్రత్యేకాధికారులు నియామకం

**కంభం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు మెంబర్ల పాలన గురువారంతో ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. కంభం మండలంలోని కంభం మేజర్ పంచాయతీకి డిప్యూటీ ఎంపీడీవో బి విజయలక్ష్మి, కందులాపురం మేజర్ పంచాయతీ, హజరత్ గూడెం పంచాయతీలకు ఎంపీడీవో వీరభద్రచారి, జంగం గుంట్ల, రావిపాడుకు తహశిల్దార్ కిరణ్, తురిమెళ్ళ మేజర్ పంచాయతీకి డిప్యూటీ ఎంపీడీవో డి బ్రహ్మయ్య, చిన్న కంభంకు ఇరిగేషన్ డిఈ హెచ్ వీరయ్య నర్శిరెడ్డిపల్లికి వ్యవసాయ అధికారి సిహెచ్ కోటేశ్వర్ రెడ్డి, ఔరంగాబాద్, ఎర్రబాలెంకు బి.శ్రీధర్,ఎల్ కోట, లింగాపురం పంచాయతీలకు డిప్యూటీ తహశిల్దార్ శ్రీనివాసులు, పెద్ద నల్లగాల్వకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవీంద్రా రెడ్డి, దర్గాకు నారాయణరెడ్డిలను నియమించారు.

## బిల్లు ఆమోదంపై అంబరాన్నంటిన సంబరాలు



**రాచర్ల, ఏప్రిల్ 2 ,ప్రభాతవార్త**

అమరావతి రాజధానిగా లోక్ సభ రాజ్యసభల్లో బిల్లు ఆమోదం పొందడంపై రాచర్ల మండలంలో సంబరాలు అంబరాన్ని అంటాయి.మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కటిక యోగానంద్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన రాచర్ల టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు ప్రజలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా యోగానంద్ మాట్లాడుతూ ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్ధత వచ్చిందని అమరావతి రాజధానికి పట్టిన గ్రహణం వీడిందని అన్నారు. ఇకపై అమరావతి శాశ్వత రాజధానిగా ఉండబోతుందని అన్నారు. రాజధాని ఏర్పాటుకు దిశా నిర్దేశం చేసిన ముఖ్యమంత్రికి కూటమి ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాలు మండలంలోని వివిధ గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.

## తురిమెళ్ళలో అమరావతి బిల్లు ఆమోదంపై మహిళల సంబరాలు



**కంభం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

అమరావతి రాజధానిగా లోక్ సభ రాజ్యసభల్లో బిల్లు ఆమోదం పొందడంపై మండలంలోని తురిమెళ్ళ గ్రామంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. గ్రామ మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ ఆధ్వర్యంలో టిడిపి మహిళా నాయకురాలు, కార్యకర్తలు అమరావతికి మద్దతుగా కొవ్వొత్తులు వెలిగించి తమ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ మాట్లాడుతూ ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్ధత వచ్చిందని అమరావతి రాజధానికి పట్టిన గ్రహణం వీడిందని అన్నారు. ఇకపై అమరావతి శాశ్వత రాజధానిగా ఉండబోతుందని అన్నారు. రాజధాని ఏర్పాటుకు దిశా నిర్దేశం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, కూటమి ప్రభుత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు నారిశెట్టి కరుణాకర్,మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజధానిగా అమరావతి చట్టబద్ధత పట్ల గిద్దలూరులో జాతరలా సంబరాలు



**గిద్దలూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణం అమరావతి విజయం సందర్భంగా ఆనందోత్సాహాలతో మిన్నంటింది. రాజ్యసభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందిన వేళ, పట్టణంలోని డా బిఆర్ అంబేద్కర్ విగ్రహం పరిసరాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. గిద్దలూరు ఎమ్మెల్యే



ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ యువనాయకులు ముత్తుముల దివ్యేష్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సయ్యద్ శానేషా వలి ఆధ్వర్యంలో ఘన విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నుంచి జాతీయ జెండాలు, పార్టీ జెండాలతో ప్రారంభమైన ర్యాలీ జై అమరావతి నినాదాలతో పట్టణ ప్రధాన వీధుల గుండా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుంది. అక్కడ రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టపాసులు పేల్చుతూ, మిఠాయిలు పంచుతూ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అమరావతికి చట్టబద్ధత సాధించడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అలాగే దేశ ప్రధాని నరేంద్ర మోదీ మరియు కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి కోసం సుమారు 33వేల ఎకరాల భూములను త్యాగం చేసిన రైతుల త్యాగం వృథా కాలేదని పేర్కొన్నారు. 1600 రోజులకుపైగా మహిళలు, వృద్ధులు, రైతులు ఎండనక, వాననక సాగించిన దీక్షలు ఈరోజు చారిత్రాత్మక విజయానికి దారి తీశాయని భావోద్వేగంతో గుర్తుచేశారు. ఇది రైతుల కన్నీటి త్యాగానికి లభించిన న్యాయమని అభిప్రాయపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన నాయకులు, మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని గందరగోళానికి గురి చేశారని ఆరోపించారు.అమరావతిని అణగదొక్కే ప్రయత్నాలు జరిగినా, చివరికి ధర్మమే గెలిచిందని స్పష్టం చేశారు. ఇకపై ఆంధ్రప్రదేశ్‌కు అమరావతే ఏకైక రాజధాని అని ఘంటాపథంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయోత్సవాన్ని జాతరలా మార్చారు.

## తలంబ్రాల మహోత్సవానికి సన్నద్ధమైన లక్ష్మి చెన్నకేశవస్వామి దేవస్థానం

### - అలంకార శోభతో మెరిసిన గాలి గోపురం



**మార్కాపురం, ఏప్రిల్ 2,ప్రభాతవార్త**

మార్కాపురం పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తి వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున నిర్వహించనున్న స్వామివారి తలంబ్రాల కార్యక్రమానికి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ప్రత్యేకంగా దేవస్థానం ప్రధాన ఆకర్షణగా నిలిచే గాలి గోపురాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి ఆధ్యాత్మిక కాంతులతో వెలిగించారు. పుష్పాలతో చేసిన అలంకరణలు, రంగురంగుల లైటింగ్‌తో గోపురం మరింత అందంగా మెరిసిపోతోంది. ఆలయ ప్రాంగణం అంతా శుభ్రపరిచి, భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. తలంబ్రాల వేడుకను తిలకించేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశముండటంతో, క్యూలైన్లు, తాగునీరు, భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు.ఈ పవిత్ర వేడుకలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందాలని భక్తులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ నిర్వహిస్తున్న వాహన సేవలు, ప్రత్యేక పూజలు ఆలయానికి మరింత వైభవాన్ని తీసుకొస్తున్నాయి. శుక్రవారం జరగనున్న తలంబ్రాల కార్యక్రమం ఈ ఉత్సవాలలో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న నాయకులు



**సీఎస్‌పురం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

మండలంలోని జంగంవారిపల్లి గ్రామానికి చెందిన దుగ్గిరెడ్డి మల్లికార్జునరెడ్డి, లక్ష్మీకుమారి దంపతుల కుమారుడు మహేంద్ర రెడ్డి, కాపా కీర్తిరెడ్డి వివాహ వేడుకలు జంగంవారిపల్లిలో జరిగాయి. ఈ వివాహ వేడుకలలో వైసీపీ మండల అధ్యక్షుడు పాలుగుళ్ళ మల్లిఖార్జునరెడ్డి, జడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య, దుగ్గిరెడ్డి జయరెడ్డి,పులి రామచంద్రారెడ్డి, వాడా లక్ష్మిరెడ్డి, గడ్డం రంగారెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, అంబాల శేఖర్‌రెడ్డి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, ఎం.అటేలయ్య, దుగ్గిరెడ్డి మాధవరెడ్డి, భేరి తిరుపతిరెడ్డి, శివన్నారాయణరెడ్డిలు పాల్గొని నూతన దంపతులు మహేంద్రారెడ్డి, కీర్తిరెడ్డిలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా.. వ్యక్తి మృతి





**పుల్లలచెరువు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

పుల్లలచెరువు మండలంలోని చెన్నంపల్లి గ్రామానికి చెందిన గుమ్మ చిన్న గురవయ్య(44) అనే వ్యక్తి 1వ తేదీ ఉదయం చెన్నంపల్లి గ్రామం నుండి పల్నాడు జిల్లాలోని దుర్గి గ్రామానికి ట్రాక్టర్లో వెళ్లి అక్కడ మొక్కజొన్న కండెలతో ఉన్న సంచులను ట్రాక్టర్ ట్రాలిలో లోడ్ చేసుకుని తిరిగి యర్రగొండపాలెం వైపు ఎన్‌హెచ్ 565 రోడ్డుపై వస్తూ ఉండగా మార్గమధ్యలో పుల్లలచెరువు మండలంలోని మురికిమళ్ళతండా గ్రామ సమీపంకు వచ్చే సరికి అక్కడ రోడ్డు ఏటవాలుగా ఉండడంతో మృతుడు నడుపుతున్న ట్రాక్టర్ అదుపు తప్పి రోడ్డు మార్జిన్‌లో ఉన్న నాలుగు అడుగుల లోతు గల సైడు కాలువలోకి దిగం వలన మృతుడు ట్రాక్టర్‌పై నుండి ప్రమాదవశాత్తు జారిపడి తలకు వెనుక భాగంలో బలమైన రక్తగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు తండ్రి గుమ్మ గురవయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టమైందని పుల్లలచెరువు ఎస్సై బి.సాంబశివరావు పేర్కొన్నారు.

## శాశ్వత రాజధానిగా అమరావతి ఆమోదంపై హర్షం



**లింగసముద్రం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

శాశ్వత రాజధానిగా అమరావతి లోకసభ రాజ్యసభ బిల్లు ఆమోదం తెలిపినందుకు లింగసముద్రమ మండల కూటమి నాయకులు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా లింగసముద్రంలో సంఘీభావంగా కొవ్వొత్తుల ర్యాలీ గురువారం నిర్వహించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బీజేపీ మాధవ్‌కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, జనసేన గ్రామ పార్టీఅధ్యక్షులు బింకం నాగేంద్ర,బీజేపీ మట్లే కొండలు,గాలంకి ప్రసాద్,అడపానరసయ్య, అడపా రంగయ్య, మాలకొండయ్యలు పాల్గొన్నారు.

## సర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానం



**హనుమంతునిపాడు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

మండలంలోని వాలిచర్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ కత్తి మరీ బాబు, వార్డు సభ్యులు ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తయిన సందర్భంగా వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి ఆధ్వర్యంలో వాలిచర్ల సచివాలయ ప్రాంగణంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదినారాయణరెడ్డి గత వైసీపీ ప్రభుత్వంలో వాలు చల్ల గ్రామ పంచాయతీ వైసీపీ బలపరిచిన అభ్యర్థి కత్తి, బాబును గెలిపించడంలో భాగస్వాములు అయిన వైసీపీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. జగనన్న ప్రభుత్వంలో వాలిచర్ల గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించడానికి పంచాయతీ నిధులను అధిక శాతం తీసుకువచ్చి సిమెంటు రోడ్డులను, మట్టి రోడ్లను నిర్మించామని తెలిపారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో వాలంటీర్లను ఏర్పాటు చేసి ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. గ్రామంలో 15 కుటుంబాలకు బాసటగా వాలంటరీల ఉద్యోగాలను అందించి ఆర్థికంగా ఆదుకున్నారని తెలిపారు. రాబోయే రోజులలో గతంలో లాగానే వైసీపీ పంచాయతీ అభ్యర్థి ఎవరైనా సరే కలిసికట్టుగా పని చేసే గ్రామంలో వైసీపీ జెండాను ఎగిరే విధంగా వైసీపీ నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు షేక్ నాసర్ వలి,ఎంపీటీసీ గాలం ఆదిలక్ష్మీ, గాండ్లపర్తి వెంకటేశ్వరరెడ్డి, కత్తి అషోరా, గండు వెంకటేశ్వర్లు, కత్తి లాజరు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యాన రైతులు ప్రభుత్వ రాయితీలను వినియోగించుకోవాలి

### - టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి



**హనుమంతునిపాడు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

మండల పరిధిలోని హనుమంతపురం గ్రామంలో గురువారం ఆత్మ వారి సౌజన్యంతో కనిగిరి ఉద్యాన శాఖ వారు నిమ్మ పంట పై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఉద్యాన రైతులకు ప్రభుత్వం నుంచి ఎక్కువ రాయితీలు ఇస్తున్నారని వాటిని రైతులు ఉపయోగించుకోవాలని, అలాగే రాయితీలో వస్తున్న డ్రిప్, స్ప్రింక్లర్లను వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే నిమ్మ తోటలలో ఉద్యాన శాఖ నుంచి, శాస్త్రవేత్తల వస్తున్నటువంటి మేలైన యాజమాన్య పద్ధతులను చేపట్టాలని తెలిపారు. అదే విధంగా ఆత్మ బీటీఎం సురేఖ మాట్లాడుతూ ఆత్మ ద్వారా రైతులకు శిక్షణ కార్యక్రమాలు, విజ్ఞాన ప్రదర్శనలు ఉంటాయని వాటిని రైతులు ఉపయోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల క్లస్టర్ ఇన్‌చార్జి గాయం తిరుపతిరెడ్డి, ఒంగోలు పార్లమెంటు టీడీపీ ఉపాధ్యక్షులు చీకటి వెంకట సుబ్బయ్య, మండల సొసైటీ ప్రెసిడెంట్ కుందురు నారాయణరెడ్డి, మండల యూనిట్ కన్వీనర్ దేవిరెడ్డి రాజారామిరెడ్డి, సానికొమ్ము నరసారెడ్డి, యర్రయ్య, హార్టికల్చర్ ఆఫీసర్ విష్ణు ప్రియ, అగ్రికల్చర్ ఆఫీసర్ నాగరాజు, స్వర్ణ గ్రామ కార్యాలయం సిబ్బంది, రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేసిన తమ్ముళ్లు



**వెలిగండ్ల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

అమరావతి బిల్లు కేంద్రంలోని ఉభయ సభలలో ఆమోదం పొందడంతో మండలంలోనితెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో భాగంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి మండల కేంద్రమైన వెలిగండ్లలోని పోలేరమ్మ గుడిలో అమ్మవారికి టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. మండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డితో పాటు మండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్‌రెడ్డి, చోడవరం మాజీ సర్పంచ్ సానా జయపాల్‌రెడ్డి, పద్మావతి అమ్మవారి గుడిలో మొక్కులు చెల్లించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీలోని పలు విభాగాలలో ప్రాతినిత్యం వహిస్తున్న తమ్ముళ్లు కొవ్వొత్తులు వెలిగించి సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పాలకవర్గం శిలాఫలకం ఆవిష్కరణ



**నాగులుప్పలపాడు, ఏప్రిల్2 , ప్రభాతవార్త**

వినోదరాయునిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో పాలకవర్గం శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమం గురువారం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ ఘట్టమనేని అశోక్‌కుమార్. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బది పాల్గొన్నారు.

## అమరావతి ఆమోదంపై కొవ్వొత్తుల ర్యాలీ



**సింగరాయకొండ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి పార్లమెంట్‌లో ఆమోదం లభించిన సందర్భంగా మండలంలోని సోమరాజుపల్లి గ్రామంలో గురువారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అమరావతికి మద్దతుగా గ్రామ ప్రజలు సంఘీభావంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగింది.ఈ ర్యాలీ సందర్భంగా పాల్గొన్న వారు కొవ్వొత్తులు వెలిగిస్తూ అమరావతికి మద్దతుగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ వేల్పుల సింగయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు శీలం సుబ్రహ్మణ్యం,కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అమరావతి బిల్లుకు ఆమోదం హర్షణీయం

### - టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ అజీమ్



**సింగరాయకొండ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

అమరావతి చట్టబద్ధత బిల్లుకు ఉభయ సభలు ఆమోదం తెలపడం ఐదుకోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు న్యాయం చేసిన చారిత్రాత్మక నిర్ణయమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ అజీమ్ అన్నారు. ఇది కేవలం రాజధాని నిర్ణయం మాత్రమే కాకుండా, తెలుగుజాతి ఆత్మగౌరవానికి దక్కిన గౌరవమని ఆయన పేర్కొన్నారు.రైతుల త్యాగాలు,ప్రజల శాంతియుత పోరాటం ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో అమరావతిని నిర్లక్ష్యం చేసి, మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని గందరగోళంలోకి నెట్టారని విమర్శించారు. రాజధాని అంశంపై ప్రజల్లో అయోమయం సృష్టించి అభివృద్ధిని అడ్డుకున్నారని ఆరోపించారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అమరావతిని చట్టబద్ధ రాజధానిగా గుర్తించడం ద్వారా అన్ని అనుమానాలకు తెరపడిందన్నారు. ఇకపై అమరావతి రాష్ట్రానికి స్పష్టమైన గుర్తింపుగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ బిల్లు ఆమోదానికి సహకరించిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషిని ఆయన అభినందించారు.

## జీఎస్‌కే సంస్థల ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు సత్కారం



**సింగరాయకొండ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

సింగరాయకొండ గ్రామపంచాయతీ పదవీకాలం ముగిసిన సందర్భంగా ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు ఘన సత్కారం నిర్వహించారు. గురువారం గంజివారి కళ్యాణ మండపంలో జీఎస్‌కే సంస్థల అధినేత గంజి ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి హాజరైన వారందరికీ పంపిణీ చేశారు. అనంతరం ఉపసర్పంచ్ ఒలేటి రవిశంకర్‌తో పాటు వార్డు సభ్యులు పడిదపు రవి,మేకల నరేష్, కళ్లగుంట నరసింహలను శాలువాలతో సత్కరించి వారి సేవలను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కాక శ్రీనివాసులు, మేకల అంకారావు, జమ్ము శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ బైక్ ర్యాలీ ... ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు : సీఎం -పీఎంకు జేజేలు..





**మార్కాపురం, ఏప్రిల్ 2,ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా మార్కాపురంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ ఉత్సాహంతో సంబరాలు నిర్వహించాయి. ఈ నేపథ్యంలో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించగా, వందలాది బైకులతో కార్యకర్తలు ప్రధాన వీధుల గుండా ఊరేగుతూ ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు.పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి నివాసం నుంచి ప్రారంభమైన ర్యాలీ కాలేజీ రోడ్‌లోని సప్తగిరి సెంటర్ మీదుగా పూల సుబ్బయ్య కాలనీ వరకు ఘనంగా సాగింది. ర్యాలీ అంతటా అమరావతికి జై.. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి జై" నినాదాలు మార్మోగాయి. పార్టీ జెండాలు ఊపుతూ, డప్పులు-తాసాలు మోగిస్తూ, పటాకులు పేలుస్తూ కార్యకర్తలు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.ర్యాలీ అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎన్‌టీఆర్‌కు జోహార్లు" అంటూ నినాదాలు చేస్తూ ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రధానమంత్రికి జేజేలు పలుకుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గం పోల్ మేనేజ్ మెంట్ ఇన్‌ఛార్జ్, కందుల రామిరెడ్డి, పలువురు నాయకులు మాట్లాడుతూ అమరావతిని ఏకైక రాజధానిగా నిలబెట్టడం రాష్ట్ర అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. రైతుల ఆకాంక్షలకు న్యాయం జరిగిందని, ఇది చారిత్రాత్మక నిర్ణయమని అభివర్ణించారు. రాష్ట్ర ప్రజల ఆశయాలను గౌరవిస్తూ తీసుకున్న ఈ నిర్ణయానికి కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో అమరావతి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.పార్టీ నాయకులు, మహిళలు, యువత పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తం కార్యక్రమం ప్రశాంతంగా, ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

## రాజధాని బిల్లుకు హర్షం



**పొన్నలూరు ఏప్రిల్ 2 (ప్రభాతవార్త )**

అమరావతిని శాశ్వత రాజధానిగా నిర్ణయిస్తూ తీర్మానించిన చట్ట భద్రత బిల్లులు పార్లమెంట్ లో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మండల కేంద్రమైన పొన్నలూరులో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణ సంచా కాల్చి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అదేవిధంగా మండలంలోని ఇతర గ్రామాలలో కూడా తెదేపా శ్రేణులు ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు.కొన్ని గ్రామాలలో సాయంత్రం కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కర్ణ కోటిరెడ్డి, మండవ ప్రసాద్, పల్లపోతు ప్రసాద్, మండవ మురళీమోహన్, తానికొండ మహేంద్ర, సర్పంచ్ షేక్ చిన్న మస్తాన్, రాపూరి కోటేశ్వరమ్మ,రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నేడు గుంటిగంగ తిరునాళ్లకు 9 విద్యుత్ ప్రభలు



**తాళ్లూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

మండలంలోని గుంటిగంగలో కొలువై ఉన్న గంగాభవానీ అమ్మవారు తిరునాళ్లకు ముస్తాబయింది. జిల్లా ప్రజల ఆరాధ్యదైవంగా విరాజిల్లుతున్న గంగమ్మతల్లిని దర్శించు



కునేందుకు ఎటువంటి అసౌకర్యాలూ కలుగ కుండా దేవదాయశాఖ సకల ఏర్పాట్లు చేస్తోంది.ఏటా చైత్రబహుళ విదియ రోజు గుంటిగంగా భవానీ అమ్మ వారికి తిరునాళ్ల నిర్వహించటం ఆనవాయితీ. ఉత్స వాలు నిర్వహణకు దేవదాయశాఖ ఈవో నర్రా నారాయణరెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ సానె సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాట్లుపూర్తి చేశారు.బుధవారం రాత్రి నుంచి సోమవరప్పాడు,తూర్పుగంగవరం, రామభద్రాపురం గ్రామాల్లో ఉత్సవాలు ఆరంభమయ్యాయి. గురువారం సోమవరప్పాడులో గ్రామోత్సవం నిర్వహించిన అనంతరం శుక్రవారం ఉదయం 6 గంటలకు ఉత్సవాలు మొదలై తిరునాళ్ల ఆరంభమవుతుంది.ఈ ఏడాది తిరునాళ్లకు 9 విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేస్తున్నారు. కొర్రపాటివారి పాలెం టీడీపీ, వైఎస్సార్ సీపీ రెండు విద్యుత్తు ప్రభలను, శివ రాంపురం టీడీపీ,వైఎస్సార్ సీపీ, జనసేనకూటమి మూడు,మాధవరం,తురకపాలెం,తూర్పు గంగవరం టీడీపీ ప్రభలు ఒకటిచొప్పున, తూర్పు గంగవరం వైఎస్సార్ సీపీ ఒకటి విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేస్తున్నారు.కొర్రపాటివారి పాలెం, శివరాంపురం టీడీపీ తడిక ప్రభలను క్రేన్లు, పొక్లెయిన్లు ఉపయోగించి పైకి లేపారు.

## ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి ఆమోదం అభినందనీయం

### - ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి




**ఒంగోలు,ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

ఆంధ్రుల రాజధాని అమరావతి అని పార్లమెంట్లో బిల్లు పాస్ అయినందుకు విశ్వవిద్యాలయ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలమణి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో ఉపకులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి మాట్లాడుతూ ఆంధ్రుల రాజధాని అమరావతిగా లోక్సభలోను రాజ్యసభలోనూ బిల్లు ఆమోదం పొందడం అభినందనీయమని పేర్కొన్నారు ఆ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి మాట్లాడొచ్చు అమరావతి దేవతల రాజధాని అని అమరావతిని ధరణికోటగాను పిలిచారని పూర్వ శాతవాహనుల ప్రఖ్యాత ప్రాంతమని పిలిచేవారని ఏ నాగరికత అభివృద్ధి నా నదీ పరివాహక ప్రాంతాల వద్దనే అభివృద్ధి చెందుతాయని అలాగే కృష్ణానది ఒడ్డున అమరావతి ఈ దేశం లోని గొప్ప రాజధానిగా అభివృద్ధి చెందుతాదని అన్ని వర్గాలకు ఇది ఉపయోగ పడే ప్రాంతం గా అమరావతిని రాజధాని ఉభయ సభలలో బిల్లు ఆమోదం పొందడం అభినందనీయమని పేర్కొన్నారు విశ్వవిద్యాలయ రిజిస్టర్ ప్రొఫెసర్ బి హరిబాబు మాట్లాడుతూ అమరావతి రాజధాని ఈ దేశంలోని గొప్ప రాజధానిని ఆంధ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉంటుందని పేర్కొన్నారు.ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ అమరావతి రాజధాని అమెరికా రాజధాని వాషింగ్టన్ డిసి కంటే గొప్ప రాజధానిగా రూపాంతరం చెందాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కంట్రోల్ అఫ్ ది ఎగ్జామినేషన్స్ జి సోమశేఖర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

8_8.qxd 4/3/2026 12:00 AM Page 1



# ఎండల వేళ దాహం తీర్చే చలివేంద్రం

**- కనిగిరిలో శ్యామల ఫౌండేషన్ సేవా కార్యక్రమం**



**కనిగిరి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

కనిగిరి పట్టణంలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రం ప్రారంభించారు. పామూరు బస్టాండ్ సమీపంలోని చర్చి ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని కనిగిరి టౌన్ తెలుగుదేశం అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.ఎండల వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ సేవ ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల మండల రైతు అధ్యక్షులు కేసరి రమణారెడ్డి, మండల క్లస్టర్ ఇన్‌చార్జి మీనిగ కాశయ్య, టీడీపీ నాయకులు కొండు విజయ భాస్కర్‌రెడ్డి, గొరిగే సుబ్రహ్మణ్యం, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు నల్లబోతుల నాగరాజు,వెంకటేశ్వర్లు, అంజయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి చట్టబద్ధత బిల్లు ఆమోదం

**- కనిగిరిలో కూటమి శ్రేణుల సంబరాలు**





**కనిగిరి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులోని లోకసభ, రాజ్యసభల్లో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందడంతో ప్రకాశం జిల్లా కనిగిరిలో కూటమి శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించాయి. బిల్లుకు మద్దతు తెలిపిన పలు పార్టీల నాయకులకు, స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్స్‌లో కార్యకర్త జైఅమరావతి,జైజై అమరావతి అంటూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, కనిగిరి మండల రూరల్ అధ్యక్షులు కొండ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అమరావతి గ్రౌండ్స్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రధాన కూడళ్లలో సాగి, బాణసంచా కాల్చుతూ సంబరాలు జరిపారు. అలాగే అమరావతి గ్రౌండ్స్‌లో జై అమరావతి అక్షరాలతో దీపాలు వెలిగించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, అచ్చాల రవి, షేక్ అహ్మద్, గుడిపాటి ఖాదర్, బుల్ల బాలబాబు, షేక్ ఖాజా రెహ్మాన్, షేక్ తాజుద్దీన్, పాతూరు నాగ, జకరయ్య, లక్ష్మయ్య, తమ్మినేని వెంకటరెడ్డి, కొల్లూరి శ్రీనివాసులు, కొబ్బరి బొండాల సుబ్బారావు, షేక్ గయాజ్, రేట్ రిటా ఫయాజ్, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కేఎస్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## త్యాగం, ప్రేమకు ప్రతీక గుడ్ ఫ్రైడే

**- క్రైస్తవులకు దద్దాల శుభాకాంక్షలు**



**కనిగిరి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

గుడ్ ఫ్రైడే యేసుక్రీస్తు మానవాళి కోసం చేసిన మహత్తర త్యాగానికి, నిస్వార్ధ ప్రేమకు ప్రతీకగా నిలిచే పవిత్ర దినమని కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పేర్కొన్నారు. కల్వరి సిలువపై యేసు పలికిన ఏడు మాటలు, ఆయన అనుభవించిన బాధలు, చివరకు మరణం ద్వారా పాప పరిహారం చేసి దేవుని ప్రేమను ప్రపంచానికి చాటి చెప్పారని ఆయన తెలిపారు. సమాజంలో ప్రేమ, సహనం, పరస్పర గౌరవం పెంపొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలోని క్రైస్తవ సోదర, సోదరీమణులకు గుడ్ ఫ్రైడే పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి కుటుంబం ఆనందం, ఆరోగ్యం, సుభిక్షంతో ఉండాలని కోరుకున్నారు. యేసుక్రీస్తు త్యాగాన్ని, క్షమాగుణాన్ని స్మరించుకుంటూ ఈ పవిత్ర దినాన్ని ప్రార్ధనలతో నిశ్శబ్ద ధ్యానంతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం స్థానిక కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో దద్దాల నారాయణ యాదవ్ పేర్కొన్నారు.

## కనిగిరి పట్టణంలో భువన నిర్మాణ కార్మికులకు స్వచ్ఛతపై అవగాహన



**కనిగిరి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా కనిగిరి పట్టణంలోని నాజ్ సెంటర్ నందు మున్సిపల్ కమీషనర్ పి.శ్రీధర్ ఆదేశాల మేరకు భవన నిర్మాణ కార్మికులకు, పట్టణ ప్రజలకు కనిగిరి పుపాలక సంఘం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, గుడ్ హెల్ఫ్ ఫౌండేషన్ డైరక్టర్ మంద్రు రమేష్ బాబు పాల్గొని కార్మికులకు తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాలపై వివరించారు. అదే విధంగా భవన నిర్మాణంలో పనికిరాని మేటీరియల్‌ను రోడ్లపై పడవేయకుండా డంపింగ్ యార్డుకు తరలించాలని సూచించారు. ప్రజా మార్గాలను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అనంతరం ప్లాస్టిక్ నిషేధం అములలో భాగంగా హెల్త్ అసిస్టెంట్ చిన్న కేశవులు స్వర్ణ వార్డు శానిటరీ సెక్రటరీలు పట్టణంలోని పలు దుకాణాలను సందర్శించి వ్యాపారులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించి, ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని సూచించారు. కార్యక్రమం చివరలో అందరితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. పరిశుభ్రతను కాపాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ప్రజలను అధికారులు కోరారు. అలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ సర్వేక్షన్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీసీపల్లి మండల హెల్త్ అసిస్టెంట్ చెన్నకేశవులు, విద్యాధికారి సంజీవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిలెండర్ నిల్వలపై విజిలెన్స్ దాడి



**కందుకూరు ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

కందుకూరు పట్టణంలో గ్యాస్ సిలెండర్లును అక్రమంగా నిల్వఉంచిన కుసుమ ఎలక్ట్రానిక్స్ షాపుపై విజిలెన్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గురువారం దాడి చేశారు. కొల్లూరు శ్రీనివాసరావు అనే వ్యక్తి నుంచి అక్రమంగా నిల్వ ఉంచిన 34 కమర్షియల్ సిలిండర్స్ స్వాదీనపరచుకున్నారు. ఇతను వీటిని ఎటువంటి అనుమతులు, లైసెన్స్ లేకుండా నిల్వవుంచి అధిక ధరలకు అమ్ముతున్నట్లు నిర్ధారించారు.సీజ్ చేసి సుచిత భారత్ గ్యాస్ ఏజెన్సీ కందుకూరు అప్పగించారు. నిందితునిపై 6(ఏ)కేసు నమోదుచేశారు. ఒంగోలు జాయింట్ కలెక్టర్ కోర్టుకు సమర్పించినున్నారు.ఈ దాడిలో ఒంగోలు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్మెంట్ సీఐ రాఘవరావు,ఎస్.ఐ.నాగేశ్వరావు,కందుకూరు ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు వైసీపీ పరిశీలకునికి పరామర్శ



**కందుకూరు ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

నెల్లూరు సెంట్రల్ జైలులో గల కందుకూరు నియోజకవర్గం వైసీపీ పరిశీలకులు రాష్ట్రకార్యదర్శి జిల్లా సెంట్రల్ బ్యాంకు మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిని గురువారం కందుకూరు వైసీపీ ఇన్‌చార్జీ మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ మరియు వెంకటగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్‌నేదురమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. కామిరెడ్డిని అక్రమంగా అరెస్టుచేసి జైలుకు పంపడం దుర్మార్గమన్నారు.కూటమి నాయకులు చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తూ ప్రజలకు అండగా నిలిచి పోరాడుతున్న కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మీద జరిగిన దాడి, ఆయన మీద నమోదు చేసిన అక్రమ కేసులను ఖండిస్తున్నామని బుర్రా తెలిపారు.అక్రమాలకు పాల్పడిన కూటమినేతలతోపాటు సంబందిత అదికారులు సైతం తగిన మూల్యం చెల్లించే రోజు దగ్గరలోనే ఉందని ఆయన అన్నారు. కూటమి పాలనంతా అవినీతి అక్రమాలు, అరాచకానికి పరాకాష్టగా మిగిలందని బుర్రా పేర్కొన్నారు.

# అమరావతికి చట్టబద్ధత - మారెళ్ళ



**దర్శి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

గురువారం మన రాష్ట్ర రాజధాని అమరావతికి చట్ట బద్ధత కల్పిస్తూ పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందిన తరుణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కల్లా శ్రీనివాస్, దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి ఆదేశాలతో దర్శి మండలం రామచంద్రాపురం గ్రామంలో దర్శి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు సచివాలయ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి దీపాలు వెలిగించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరిత,సచివాలయ సిబ్బంది, గ్రామ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# నేడే చదలవాడ రాములోరి కళ్యాణం



**నాగులుప్పలపాడు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

చదలవాడ గ్రామంలో చరిత్రతమైన శ్రీ రఘునాయక స్వామి కళ్యాణ మహోత్సవం ఏర్పాట్లను పూర్తి చేసినట్లు దేవాలయ అధికారులు తెలిపారు. కళ్యాణ మహోత్సవం తిలకించేందుకు పది వేల మందికి పైగా భక్తులు హాజరవుతారు. అందుకు కావాల్సిన కళ్యాణ వేదిక ఇప్పటికే సిద్దం చేశారు. ఉదయం 9గంటలకు ప్రారంభమవుతున్న కళ్యాణం మధ్యాహ్నం 2గంటలకు ముగిస్తారు. అనంతరం రాములోరి కళ్యాణం గ్రామోత్సవం జరుగుతుంది. ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు జిల్లాల నలుమూలల నుంచి భక్తులు విరివిగా హాజరవుతారు.

**చదలవాడ రఘునాథ స్వామి ప్రత్యేకత :**

చదలవాడ గ్రామంలో చరిత్రమైన రఘునాథ స్వామి ఎడమవైపు లక్ష్మణస్వామి కుడివైపు సీతాదేవితో గిరిజిల్లుతున్నారు. సీతాదేవిని వెతుకుటకు శ్రీరాముడు ఈ ప్రాంతమునకువచ్చి వానర సైన్యాన్ని నాలుగు విభాగాలుగా విభజించి నాలుగు దిక్కులకు పంపినందుకు ఈ గ్రామానికి శుత్రనాటికను పేరు వచ్చినట్లు స్థల పురాణం వెల్లడించింది. ఈ దేవాలయం ఆగస్త్య మహాముని ప్రతిష్ట కార్యక్రమాన్ని చేసిన శాసనాలు ఇప్పటికి ఈ దేవాలయాలలో కొలువై ఉన్నాయి.

**గరుడ పక్షి వస్తేనే కళ్యాణం :**

కళ్యాణ మహోత్సవంలో తలంబ్రాలు పోయడానికి గరుడ పక్షి వచ్చి ఆలయం చుట్టూ మూడు సార్లు ప్రదక్షిణ చేస్తేనే ఈ ఆలయంలో రాములోరి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తారు. క్రీస్తు 461 సంవత్సరంలో ఈ ఆలయంని ప్రతిష్టిత జరిగినట్లు కలశంపై లెక్కించబడిన అక్షరాలు ఇప్పటికి ఇలానే ఉన్నాయి. ఆలయ జీర్ణోద్దరులకు పనులు వేగవంతం చేసి ఆలయం పుణ్యర్మణంతో పాటు శ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా పున: ప్రతిష్ఠకార్యక్రమాన్ని నిర్వహించారు.

**రధోత్సవం యువతకు ఎంతో ఇష్టం :**

రాములోరి కళ్యాణానంతరం రథోత్సవ కార్యక్రమాన్నిఘనంగా నిర్వహిస్తారు.ఈ రథోత్సవ కార్యక్రమానికి యువత యువకులు ఎక్కువగా పాల్గొనడానికి ఆసక్తి చూపుతారు.పెళ్లికాని యువత యువకులుఈ రథోత్సవాల్లో పాల్గొని రథాన్నితాకిన లాగిన వారికి శుభప్రదం జరుగుతుందని మూఢనమ్మకం దాంతో రథోత్సవ కార్యక్రమానికి జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు రావడం మరో విశేషం.

**పటిష్ట బందోబస్తు :**

శ్రీ రఘునాయక స్వామి కళ్యాణ మహోత్సవం అనంతరం రథోత్సవ కార్యక్రమానికి భారీగా అధికారులు భక్తులు ఆలయ కమిటీ సిబ్బంది వేద పండితులు హాజరు కావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికలతో నాగులుప్పలపాడు ఎస్సై మహేందర్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా ఉన్నతాధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు కెమెరాలు పర్యవేక్షణ ఉంచారు. తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ మంచినీటి సదుపాయంతో పాటు మెడికల్ క్యాంపులు అత్యవసర వాహనాలను సిద్దంగా ఉంచారు.

## గంజాయి డ్రగ్స్‌కి విద్యార్థులు యువకులు దూరంగా ఉండాలి

**- డీవైఎఫ్ఐ యాంటీ డ్రగ్స్ జనచైతన్య జీపు యాత్ర పోస్టర్ ఆవిష్కరించిన దర్శి ఎక్సైజ్ సీఐ కే.శ్రీనివాసరావు**



**దర్శి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

డీవైఎఫ్ఐ యాంటీ డక్స్ ఫోరం ఆధ్వర్యంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా,పీఎన్ఎం, యూటీఎఫ్, జేవీవీ ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జన చైతన్య జీపు యాత్ర జరుగుతుందని జయప్రదం చేయాలని గురువారం కరపత్రాలను ఆవిష్కరించిన దర్శి ఎక్సైజ్ సీఐ కే.శ్రీనివాసరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు యువకులు నిరుద్యోగులు గంజాయికి డ్రగ్స్‌కి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మించాలని గంజాయి డ్రగ్స్ వ్యాపారస్తులను గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని, విద్యార్థులు యువతకు డ్రగ్స్ ప్రమాదాలపై అవగాహన కల్పించాలని ఇలాంటి జీపు యాత్రలు నిర్వహించడం మంచి పరిణామం అని ఆయన అన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య మాట్లాడుతూ మూడు రోజులు పాటు జన చైతన్య జీపు యాత్ర ని నిర్వహించడం జరుగుతుందని, దీనిలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని, గంజాయి డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మించడం కోసం ప్రతి ఒక్కరూ కంకణబద్దులు కావాలని డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలపై ప్రతిజ్ఞలు నిర్వహించాలని మూడు రోజులు పాటు జరిగే ఈ జీపు యాత్రను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మీనిగ శ్రీను, జేవీవీ మండల అధ్యక్షులు కేతు రమణారెడ్డి,డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి ఆర్ జెస్సిపాల్, జేవీవీ నాయకుడు మారంరెడ్డి యల్లమందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ కాలనీలను పరిశీలించిన డీఈ



**ముండ్లమూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

మండలంలోని వేంపాడు గ్రామంలో ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ కాలనీ హౌసింగ్ కాలనీలను గురువారం పరిశీలించిన హౌసింగ్ డీఈ కోటేశ్వరరావు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఈ పాటికి మంజూరైన కాలనీలకు సంబంధించిన హౌసింగ్‌లని పర్యవేక్షణ చేయటం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఐసీ వెంకటేశ్వరరెడ్డి,ఈఎ కోటిరెడ్డి, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## కరోనా సమయంలో సర్పంచ్‌లు దేవుళ్ళులాగా పని చేశారు

**- నియోజకవర్గంలోని వైసీపీ సర్పంచ్‌లను సన్మానించిన ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ**



**దర్శి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

దర్శి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో వైసీపీ సర్పంచ్‌లను గురువారం వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో దర్శి వైసీపీ పార్టీ ఆఫీసులో సర్పంచ్‌లను సన్మానించిన దర్శి ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో వారు మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రజలకు దేవుళ్ళులాగా సేవలు అందించిన ఘనత సర్పంచ్‌లదే అని కొనియాడారు. సర్పంచ్‌లు చేసిన పనులకు బిల్లులను కూడా మార్చుకోలేని పరిస్థితి ఏర్పడిందని, మన ప్రభుత్వం వచ్చిన తర్వాత పెండింగ్లో ఉన్న బిల్లులు మొత్తాన్ని ఇప్పిస్తానని, కష్టాల్లో ఉండి కూడా పని చేశారని, నా నియోజకవర్గంలోని సర్పంచ్‌లకు బిల్లులను ఏదో ఒక విధంగా న్యాయం చేస్తానని, ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ నా గెలుపు కోసం కృషి చేసి నన్ను గెలిపించారని, రేపు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా మీ గెలుపు కోసం అమ్మ నేను ప్రతి గడప తిరుగుతామన్నారు. రక రకాల సమస్యలు ఉన్న కష్టపడదాం పదవులు అయిపోయినా కూడా అందరూ పని చేద్దామన్నారు. అందరూ ధైర్యంగా ఉండండి మన నాయకుడు జగన్ అన్నని సీఎం గా చేసుకోవాలన్నారు. మిమ్మల్ని అందరిని జగనన్న దగ్గరికి తీసుకుపోతామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ కొంత మంది సర్పంచ్‌ల చెక్ పవర్ కూడా తీసేశారని బాధపడ్డామన్నారు. మన శివన్నని వచ్చే ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. మిమ్మల్ని అందరిని ఈ రోజు సన్మానించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల సర్పంచ్‌లు, వైసీపీ మండల నాయకులు పాల్గొన్నారు.

## టీఆర్ఆర్ కాలేజిలో రాజధాని సంబరాలు



**కందుకూరు ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

రాష్ట్రరాజదానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించడంపట్ల కందుకూరు ఆర్.ఆర్.ప్రభుత్వ.డిగ్రీ కళాశాల సంబరాలు చేశారు.ఉన్నత విద్యాశాఖ ఆదేశాల మేరకు కళాశాలలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. జై అమరావతి అని నినదించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా॥ ఎం.రవి కుమార్ మాట్లాడుతూ 2014 నుంచి రాజధాని లేకుండా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పార్లమెంటు ద్వారా అమరావతిని శాశ్వత రాజధానిగా నిర్ణయిస్తూ, బిల్లు ఆమోదం పొందడం హర్షించదగ్గపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో ఎపి జన్‌కో విద్యుత్ ఉత్పత్తి

**- అధికారులకు మంత్రి గొట్టిపాటి ప్రశంసలు**



**అద్దంకి ,ఎఫ్రియల్ 2, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలతో విద్యుత్ ఉత్పత్తిలో రికార్డులు సృష్టిస్తున్న ఏపీ జెన్కో 1650 మెగావాట్ల సామర్థ్యానికి గాన, 1643 మెగావాట్ల ఉత్పత్తి (99.58 ) నమోదు చేసిన ఆర్టీపీపీసీఎం ఆశయసాధన దిశగా పని చేస్తున్న జెన్కో ఇంజనీర్లను రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో డిస్కం, ట్రాన్స్ కో ఇంజనీర్లు కూడా సమిష్టి కృషితో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను తక్కువ ఖర్చుతో అందించాలని మంత్రి ఆకాంక్షించారు.

**అమరావతి గెలుపు ఆంధ్రుల ఆత్మగౌరవ మలుపు అద్దంకిలో మిన్నంటిన సంబరాలు**

**- చట్టబద్ధతతో చేకూరిన న్యాయం అద్దంకిలో కూటమి శ్రేణుల విజయ ర్యాలీ**

**- నిలిచిన రైతుల త్యాగం.. వెలిగిన రాజధాని భాగ్యం**

**- అద్దంకిలో పండుగ వాతావరణం**



**అద్దంకి, ఏప్రిల్ 2 (ప్రభాతవార్త)**

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి ఉభయ సభల్లో చట్టబద్ధత కల్పిస్తూ బిల్లు ఆమోదం పొందడంపైఅద్దంకి పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవం నిలిచిన ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని కూటమి శ్రేణులు మరియు పట్టణ ప్రజలు భారీ విజయ ర్యాలీని నిర్వహించారు. పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీలో కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీ మార్గమధ్యలో పొట్టి శ్రీరాములు గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ర్యాలీ కొనసాగి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహం వద్దకు చేరుకుంది. అక్కడ కూడా అంబేద్కర్ గారికి నివాళులర్పించిన అనంతరం, భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. "జై అమరావతి.. మన అమరావతి" అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలతో అద్దంకి పురవీధులు మారుమోగాయి.రైతుల పోరాటానికి దక్కిన గౌరవం:ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. "గత ఐదేళ్లుగా ఎన్నో కుట్రలు, అణిచివేతలను ఎదుర్కొని, సుమారు 1600 రోజులకు పైగా పట్టువదలని పోరాటం చేసిన అమరావతి రైతుల త్యాగానికి దక్కిన అతిపెద్ద విజయం ఇది. రైతులపై పెట్టిన అక్రమ కేసులు,పోలీసుల లాఠీ దెబ్బలకు ఈరోజు చట్టబద్ధత రూపంలో న్యాయం జరిగింది. అమరావతి గెలుపు రాష్ట్ర ప్రజలందరి విజయం" అని పేర్కొన్నారు.అమరావతికి అండగా నిలిచిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు ఈ సందర్భంగా వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "మన రాజధాని అమరావతి మన భవిష్యత్తు" అని ఆకాంక్షించారు.

## సర్పంచ్ సుబ్బయ్యను సన్మానించిన సచివాలయ సిబ్బంది,వార్డు సభ్యులు,గ్రామస్తులు



**కొరిసపాడు, ఎఫ్రియల్ 2,ప్రభాతవార్త**

మండలంలోని బొడ్డువానిపాలెం పాలెం గ్రామ సర్పంచ్ నేరెళ్ల సుబ్బయ్య పదవీకాలం ముగియడంతో గురువారం నాడు గ్రామ సచివాలయంలో సచివాలయ సిబ్బంది, వార్డు సభ్యులు,గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నవారు మాట్లాడుతూ ప్రభుత్వ రక్షణశాఖ ఉద్యోగిగాపని చేస్తూ రిటైర్మెంట్ అయిన సుబ్బయ్య ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో పంచాయతీ సర్పంచిగాగ్రామస్తుల అభిమానంతో గ్రామంలో ఎన్నడూ లేని విధంగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అన్నారు.సుబ్బయ్యతన ఐదు సంవత్సరాల పదవీకాలంలో గ్రామంలో శాశ్వత నిర్మాణాల పై ప్రత్యేకంగా దృష్టి పెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక మంత్రి గొట్టిపాటి సహకారంతోగ్రామంలో పలు చోట్ల అంతర్గత సిమెంట్ రోడ్లను నిర్మించారన్నారు. అంతేకాక శివాలయం వద్ద పటిష్టమైన కల్వర్టు నిర్మించడంతోపాటు, గ్రామంలో ప్రవహించే వాగులపై అనేక చోట్ల కూడా కల్వర్ట్లను నిర్మించారన్నారు. గ్రామంలో ఇటీవలనే మహాప్రస్థానాన్ని కూడా నిర్మించారన్నారు. తన పదవి కాలం అంతా గత సర్పంచుల వలె కాక, తన స్వతంత్ర నిర్ణయాలతో అభివృద్ధి పథంలో అవినీతి రహితంగా,పారదర్శకంగా పనిచేస్తూ గ్రామపాలనలో తనదైన ముద్ర వేశాడని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నూర్ అహ్మద్,వీఆర్వోలు మారుతికుమార్,ఆర్.సుబ్బారావు,వెంకటేశ్వరరెడ్డి,మహిళా కానిస్టేబుల్ అనూష, విజయలక్ష్మి లతోపాటు గ్రామ టిడిపి నాయకులు గుమ్మడిల్లి కొండలు,బ్రహ్మం, మస్తాన్ దాసు, గండే ఎహేస్కేల్ గండే కొండలు,సిద్ధంశెట్టి అశోక్‌లతోపాటు పలువురు గ్రామస్తులు సర్పంచ్ అభిమానులు పాల్గొన్నారు.

## రాజధాని అమరావతి బిల్లు ఆమోదానికి మద్దతుగా

**దీపాలు వెలిగించిన మండల ఉద్యోగులు, నాయకులు**



**కొరిసపాడు, ఎఫ్రియల్ 2, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా పార్లమెంటు, రాజ్యసభలు ఏకగ్రీవంగా ఆమోదించడంతో సీఎం చంద్రబాబు,మంత్రి లోకేష్‌లపిలుపుమేరకు గురువారం సాయంత్రం కొరిశపాడు మండల కార్యాలయంలో మండలఉద్యోగులు,టిడిపి నాయకులు సంతోషంతో దీపాలు వెలిగించి తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు జీవి సుబ్బారెడ్డి, ఎంపీడీవో ఆర్ రాజ్యలక్ష్మి, ఏపీవో గాయత్రి లక్ష్మి ,ఎంఈఓ పున్నయ్య,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చింబోతుల సత్యనారాయణ ,ఎడం భవానీ,ప్రసాద రెడ్డి ,సాధినేని మస్తానరావు ,సాదినేని శ్రీనివాసరావు లతో పాటు పలువురు మండల కార్యాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీశారద శిల్పకళా మందిరంలో ఉచిత అడ్మిషన్స్

**అద్దంకి, ఎఫ్రియల్ 2,ప్రభాతవార్త**

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలోని శ్రీ శారద శిల్పకళా మందిరం వారి ఆధ్వర్యంలో 15 సంవత్సరాల నిండిన యువతీ యువకులకు 4 సంవత్సరముల కోర్సును ఉచితముగా రాతి శిల్పకలను నేర్పబడును. ఈ శిక్షణ కాలంలో భోజనం వసతి సౌకర్యములు కల్పించి,రెండో సంవత్సరం నుండి స్టైఫండ్ ఇవ్వబడును.ఈ కోర్సులో చేరదలుచుకున్నవారు శిల్ప కళాశాల ప్రిన్సిపాల్ ,డి రవీంద్రచారి,శిల్పి, శ్రీశారద శిల్పకళామందిరం ఆళ్లగడ్డ నంద్యాల జిల్లా,8142711990,9849211807వారికి దరఖాస్తు చేసుకొనవలెను.ప్రకాశంజిల్లాలోని ఉత్సావంతమైన యువతీయువకులు ఈ సదవకాశం వినియోగించు కోవాలని ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసచారి తెలియజేశారు.

## కొమ్మాలపాడు పాఠశాలల్లో వెలుగులోకి అక్రమాలు

**- జిల్లా ఉప విద్యాశాఖ అధికారి గంగాధరరావు తనిఖీల్లో బహిర్గతం**



**సంతమాగులూరు, ఎఫ్రియల్ 2,ప్రభాతవార్త**

మండలంలోని కొమ్మాలపాడు గ్రామంలోని జిల్లా చీరాల ఉప విద్యాశాఖ అధికారి గంగాధరరావు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేయగా పలు పరిపాలనా లోపాలు, అక్రమాలు బయటపడ్డాయి. విద్యా వ్యవస్థలో పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తే విధంగా ఈ లోపాలు ఉండటం గమనార్హం. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదుగురు ఉపాధ్యాయులు పనిచేస్తుండగా, వారిలో ఒకరు బోధన కార్యక్రమాలకు దూరంగా ఉన్నట్లు గుర్తించారు. ఇది విద్యార్థుల బోధన నాణ్యతపై ప్రతికూల ప్రభావం చూపే అంశంగా భావిస్తున్నారు. విద్యార్థుల హాజరు విషయంలో కూడా గణనీయమైన వ్యత్యాసాలు బయటపడ్డాయి. ఆన్‌లైన్‌లో 60 మంది హాజరు నమోదు చేయబడగా, వాస్తవానికి 42 మంది మాత్రమే తరగతులకు హాజరైనట్టు తేలింది. ఇది హాజరు నమోదు విధానంలో నిర్లక్ష్యం లేదా ఉద్దేశపూర్వకంగా తప్పుదోవ పట్టించే చర్యలపై అనుమానాలు కలిగిస్తోంది. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన రికార్డుల్లో కూడా అసమానతలు కనిపించడం ఆర్థిక పారదర్శకతపై సందేహాలు రేకెత్తిస్తోంది.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. 54 మంది విద్యార్థులు మాత్రమే హాజరుగా ఉన్నప్పటికీ, ఆన్‌లైన్ రికార్డుల్లో 81 మంది హాజరు నమోదు చేయబడింది. ఇది వ్యవస్థలో ఉన్న లోపాలను స్పష్టంగా చూపిస్తోంది. మధ్యాహ్నభోజన పథకానికి సంబంధించిన రికార్డులు కూడా సక్రమంగా నిర్వహించబడక పోవడం వల్ల పథకం అమలులో నిర్లక్ష్యం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఈ నేపథ్యంలో,రెండు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గమనించిన లోపాలపై పూర్తి వివరణలను రెండు రోజుల్లోగా జిల్లా చీరాల ఉప విద్యాశాఖ అధికారి కార్యాలయానికి సమర్పించాలని గంగాధరరావు ఆదేశించారు. అవసరమైతే కఠిన చర్యలు తీసుకునే అవకాశమున్నట్లు సమాచారం.ఈ ఘటన విద్యా సంస్థల పర్యవేక్షణలో మరింత కట్టుదిట్టమైన చర్యలు అవసరమని సూచిస్తోంది. హాజరు నమోదు, మధ్యాహ్న భోజన పథకం అమలు వంటి కీలక అంశాల్లో పారదర్శకత లేకపోతే,ప్రభుత్వ పథకాల లక్ష్యాలు దెబ్బతినే ప్రమాదం ఉందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

## ప్రతి విద్యార్థి ఇష్టంతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు

**- డిప్యూటీ కలెక్టర్‌లు నాగిరెడ్డి, నాసరయ్య**



**సంతమాగులూరు, ఎఫ్రియల్ 2,ప్రభాతవార్త**

ప్రతి విద్యార్థి కూడా కష్టంతో కాకుండా ఇష్టంతో చేడివినట్లయితే మంచి ఫలితాలను సాధించవచ్చని డిప్యూటీ కలెక్టర్ మర్రెడ్డి నాగిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన సంతభాగులూరు సమీపంలో ఉన్న ఇండస్ ర్యాలీ పబ్లిక్ పాఠశాల మొదటి వార్షికోత్సవంలో భాగంగా డిప్యూటీ కలెక్టర్లు మర్రెడ్డి నాగిరెడ్డి,కె నాసరయ్య, నరసరావుపేట సమీపంలో ఉన్న ఈశ్వరి ఇంజనీరింగ్ చైర్మన్ షరీఫ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు . కార్తికేయ విద్యాసంస్థల నుండి అంచలంచెలుగా ఎదుగుతూ చిన్నారులకు కూడా విద్యా బుద్ధులు నేర్పించే క్రమంలో ఒక పాఠశాల స్థాపించాలనే ఉద్దేశంతో సంవత్సరం క్రితం ఇండస్ వ్యాలీ పబ్లిక్ స్కూల్ అనే నామకరణంతో పాఠశాలను ప్రారంభించి ఒక విద్యా సంవత్సరం అయిపోవటం దానికి ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా మేము ముఖ్యంగా పాల్గొనడం గర్వకారణంగా ఉందనని ముఖ్య అతిథి ఈశ్వర్ ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ షరీఫ్ అన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులతో పాటు పాఠశాల డైరెక్టర్ కారసాని శివశంకర రెడ్డి,కూరపాటి సత్యనారాయణ,కాలేజీ ప్రిన్సిపల్అంజిరెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

